తా—ఏమి సౌఖ్యమని మేమీప్రాణముల ధరింతుము. కాంతా! నాప్రాణము లిప్పుడే యుత్క్రాంతములగు నట్లున్నది.

స్త్రీ—నాథా! నాకునట్లయి యున నేను మృతిఁ బొందుటవ అవు తధరింపుము నీప్రాణముల.

తా—రాజేంద్రా! కడుపుణ్యమగును మావాఁడేమనెను చెప్పుమా యిప్పుడవచ్చెదము.

దళ—నన్ను క్షమింపుఁడు. నాకోరిక యేదైన మీరొనరింపకున్న నేఁజెప్పను.

తా—రాజాధమా! ఇట్టికటికి బుద్ధిదగునా? మానోటికడిదీసి నిరపరాధు మాకొమారుఁ డెగటార్చి క్షణార్ధమునఁ జావనున్న తలిదండ్రుల యాశాపూర్తినొనరింపవా?

మానిని॥

భూపకులాధమ మావగు ముద్దులపుత్రు నిమానక చంపితివా।
పాపము చాలక మా సుతు మాటలఁ బల్కవె నిర్దయమానవమా
తాపము చేనడలొందెడి కలంగి "సుతా సుత" యంచు చెలువచ్చెదమో
మాపగిది న్మరణంబున నాజి "సుతా సుత" యంచు నె చావుమిఁకన్

శతవృద్ధులమైన మే మేకపుత్రవిషయమై యెల్లప్పుడు "పుత్రా! పుత్రా" యని యఱచి చచ్చెదమో యట్టి ప్రాప్తియే నీకుఁగలుఁగుఁగాక.

దళ—వాచంయమవర్యా! నాఘోరపాపమునకీయల్పశాప మెక్కడి కెక్కును? అయ్యో! మీకరుణ యెంతని వచింపవచ్చును. నలువది యేండ్లనుండి యెన్ని వివాహములైనను నెన్ని పూజావ్రతాదుల నొనర్చినను, బుత్రుల గానక "పుత్రుఁడో పుత్రుఁడ" నియేకరువున్న నాకు మీశాపవ్యాజమునఁ బుత్రునిఁ గలిగించితిరే. నాదుష్కృతము నీజన్మమునఁ దీఱ్పనీక చచ్చినరకముల పాలగునట్లు మీ రాతము నర్చితిరి.

ఉ॥ ఎన్నఁగరాని పాపమున కీక్రియ శాపము నించుఁ బుత్రసం।
పన్నుఁగఁ జేయఁజాలితి రపత్యవిహీనుని నిట్లు నింతురే।
మన్ననఁ దాపసోత్తముల మానస మానవనీత తుల్యమం।
చున్నటె బల్కుపల్కులిటు వాడనిదర్శనమయ్యె మీ యెడన్॥

ఇప్పుడు నిశ్శంకముగా మీపుత్రుని కడమాటవచించెదను. దుష్కర్ముండనైన నను నిర్దగ్ధునిఁగాఁ జేయకుండఁ బదనమాలుగాఁ మిమ్ము వేఁడుమనినాఁడు. ఇదియే యతని మాట. ఎంతటిదయాళుఁడో.

తా—స్త్రీ— } హా! కుమారా! కరుణాకరా!
తా— } (చత్తురు)

దళ—హా! దైవమా! (అని మూర్ఛిల్లును) (యవనిక పడును)

